817) శ్రీ

ప॥ పాటించి నమ్మిన వారి భాగ్యముగాదా । కోటిసుద్దులేల యిదె కోరి చేకొనేది ॥

చ॥ స్వామిద్రోహియైనచండిరావణాసురుడు । కామించి శరణంటేను కాచే నంటివి ।
యేమని నీదయ యెంతు నెంతని నీమహిమెంతు । ఆమాటకు సరియౌ నఖిలవేదములు ॥

చ॥ దావతి సీతాద్రోహము దలచి కాకాసురుడు । కావుమని శరణంటే గాచితివి ।
ఆవల నీపని యెట్టు అట్టె నీమన్నన యెట్టు । యీావల నీశరణనే ఇందుసరే తపము ॥

చ॥ చిక్కు లిన్ని నికనేల చేరి యేపాటివాడైన । గక్కన నీశరణంటే గాతువు నీవు ।
అక్కరతో నిన్ను శరణంటిమి శ్రీవేంకటేశ । యెక్కువ నీబిరుదుకు యీాడా పుణ్యములు ॥